ChimataMusic.com
Patha Patala Parnasala

# నా పేరు బికారి.. నా దారి ఎడారి

చిత్రం: శ్రీ రాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్ (1976)

పాడినవారు: బాలు

సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు

గీత రచయిత: దేవులపల్లి కృష్ణశాస్త్రి

---

పల్లవి:

నా పేరు బికారి.. నా దారి ఎడారి

మనసైన చోట మజిలీ.. కాదన్నచాలు బదిలీ

నా దారి ఎడారి.. నా పేరు బికారి

నా దారి ఎడారి.. నా పేరు బికారి

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

తోటకు తోబుట్టువును.. ఏటికి నే బిడ్డను

పాట నాకు సైదోడు.. పక్షి నాకు తోడు

విసుగు రాదు.. ఖుషీ పోదు.. వేసట లేనే లేదు

విసుగు రాదు.. ఖుషీ పోదు.. వేసట లేనే లేదు

అసలు నా మరో పేరు ఆనంద విహారి

నా దారి ఎడారి.. నా పేరు బికారి

నా దారి ఎడారి.. నా పేరు బికారి

చరణం 2:

మేలుకొని.. కలలుగని.. మేఘాల మేడపై మెరుపు తీగలాంటి నా ప్రేయసినూహించుకుని

ఇంద్రధనస్సు పల్లకీ ఎక్కి కలుసుకోవాలని.. అ అ ఆ.. ఆ అ ఆ.. ఆ ఆ ఆ ఆఆ అ..

ఇంద్రధనస్సు పల్లకీ ఎక్కి కలుసుకోవాలని

ఆకాశవీధిలో పయనించు బాటసారి

నా దారి ఎడారి.. నా పేరు బికారి

నా దారి ఎడారి.. నా పేరు బికారి

<u>చరణం 3:</u>

కూటికి నే పేదను.. గుణములలో పెద్దను

కూటికి నే పేదను.. గుణములలో పెద్దను

సంకల్పం నాకు ధనము.. సాహసమే నా బలం

ఏనాటికో ఈ గరీబు కాకపోడు నవాబు

ఏనాటికో ఈ గరీబు కాకపోడు నవాబు

అంతవరకు నేనొక నిరంతర సంచారి

నా దారి ఎడారి.. నా పేరు బికారి

నా దారి ఎడారి.. నా పేరు బికారి

ChimataMusic.com
Patha Patala Parnasala